
# తమిళనాడులో విజయ్ శకం ప్రారంభం

## సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన జన నాయగన్

## విజయ్‌తో పాటు 9 మంది మంత్రుల ప్రమాణం

## ప్రమాణ స్వీకార వేడుకలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా రాహుల్ గాంధీ, త్రిష








వెబ్ డెస్క్, బతుకమ్మ:తమిళనాడు సీఎం సి. జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ప్రమాణ స్వీకారం వేడుకలలో తమిళనాడు ఇంచార్జీ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, టివికే అధినేత విజయ్ చేత సీఎంగా ప్రమాణ స్వీకారం చేయించారు. విజయ్ అనే నేను తమిళనాడు సీఎంగా ప్రమాణం చేస్తున్నాను అనగానే స్టేడియం మొత్తం సీఎం, సీఎం విజయ్.. అంటు నినాధాలతో దద్దరిల్లింది. విజయ్ తో పాటు తోమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సినీ నటి త్రిష కృష్ణన్ సేంటర్ ఆప్ అట్రాక్షన్ గా నిలిచారు. తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ప్రధాని మోడి, తెలంగాణ సీఎం రెవంత్ రెడ్డితో పాటు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రభుత్వంలో నేనే పవర్ సెంటర్...**

కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం లో తనకు ఎవరు బాసులు లేరని..వేరే పవర్ సెంటర్ లేదని తానే పవర్ సెంటర్ అన్నారు తమిళనాడు సీఎం విజయ్ అన్నారు.. సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత విజయ్ మాట్లాడుతూ.. నాకు ఆకలి తెలుసు.. పేదరికం తెలుసు.. నేను దేవ దూతను కాదు. అది చేస్తాం ఇది చేస్తా అని చెప్పను అని చెప్పింది చేస్తా అన్నారు. తమిళనాడు ఏర్పడింది అస్థిర ప్రభుత్వం కాదని సుస్థిర ప్రభుత్వం అని సీఎం విజయ్ అన్నారు. తమిళనాడులో కొత్త శకం ప్రారంభమైంది.. ప్రజలకు టివికే అండగా ఉంటుంది.. ఇది ఉన్న నేరుగా మాట్లాడుతూ.. నేను మీకు హామీ ఇస్తున్నాను.... టివికే కార్యకర్తలు లేకుంటే నేను లేను. రాజకీయాల్లోకి వస్తే మేము చూసుకుంటాం ఆహ్వానించి అక్కున చేర్చుకున్నారు.ప్రభుత్వం ఏర్పడటానికి అధికారంలోకి రావడానికి పనిచేసిన కనిపించని వారియర్స్ కు కోటి




వందనాలు. ఎవ్వరికి తెలియకుండా చీకటి రాజకీయాలు చేయను అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 10 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని త్వరలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం అన్నారు...

**పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై తొలి సంతకం...**

తమిళనాడు సీఎంగా ప్రమాణ స్వీకారం తరువాత విజయ్ రాష్ట్రంలో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేశారు. మహిళ భద్రతపై రెండో సంతకం చేసి షీ టీంల తరహా వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. తమిళనాడులో గత కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న డ్రగ్స్ వ్యతిరేకంగా ఈగల్ తరహా వ్యవస్థ కోసం మూడో సంతకం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై సంతకం చేసినట్లు తెలిసింది...





# హనుమాన్ పెద్ద జయంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## ● అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలి

## ● జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల్, బతుకమ్మ :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా భక్తులు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా 950 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కొండగట్టు జేఎన్‌టీయూ కళాశాలలో ఆదివారం నిర్వహించిన బ్రీఫింగ్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తును 6 సెక్టార్లుగా విభజించి, 3 షిఫ్టుల విధానంలో పోలీసు సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే జిల్లా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీసు సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో పనిచేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.





ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్లను పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల పాటు పోలీసు నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయస్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేలా ప్రతి పోలీసు బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు.

**పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా నియంత్రణ చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా స్టాపర్లు, కోన్స్, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్లను వారి బ్యాగులు, జెండాలకు అంటించడం జరిగిందన్నారు. రోడ్డు ఇరువైపులా నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# జూన్ 2 లోపల హామీలను అమలు చేయాలి

## అప్పటికీ హామీలు అమలు చేయకుంటే

## ఉద్యమకారులతో కలిసి ఆందోళన

## తెలంగాణ ఉద్యమకారుల సంఘాలతో

## టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సమావేశం



హైదరాబాద్, బతుకమ్మ :కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలకు జూన్ 2 వరకు గడువు ఇస్తున్నామని అప్పటికీ హామీలు అమలు చేయకుంటే ఉద్యమకారులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ జార్ఖండ్ ప్రభుత్వం ఉద్యమకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాల తరహాలో తెలంగాణలో ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భువనగిరి జిల్లా కేంద్రం లో సభ నిర్వహించాలని, భూపోరాటాలు ఉధృతం చేయాలని, జిల్లాల వారీగా ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు రూప్ సింగ్, సయ్యద్ ఇస్మాయిల్, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మూల ప్రభాకర్ గౌడ్, కార్యదర్శులు వెలమల రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు బోగి పద్మ, నాయకులు గుస్సా రవీందర్, అరుణ, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్, కొడిమల కృష్ణ, డీఎస్ మాణిక్యమ్మ, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు రామగిరి ప్రకాశ్, ఉపాధ్యక్షులు బీరకాయల మధుసూదన్, భరత్ రెడ్డి, తొలి దశ ఉద్యమకారుల సంఘం ఉపాధ్యక్షులు సాజిద సికిందర్, శ్రీవల్లి, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉద్యమకారులతో కలిసి కల్వకుంట్ల కవిత సహపంక్తి భోజనం చేశారు.

